గత 10 సంవత్సరాలుగా
శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రచురితమవుతూ,
అమెరికాలోని తెలుగువారిని
అలరిస్తున్న ఏకైక తెలుగు వార్తాపత్రిక

THE FIRST GLOBAL TELUGU NEWSPAPER
తెలుగు టైమ్స్
Telugu Times



# అమెరికా అంతటా విస్తరిస్తున్న నాట్స్

Back



అమెరికాలో తెలుగు జాతిని ఏకం చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తన పరిధిని మరింత పెంచుకుంటుంది.. అంగ రంగ వైభవంగా నాట్స్ మూడవ అమెరికా తెలుగు సంబరాలను నిర్వహించిన నాట్స్ కు ఇప్పుడు ప్రవాసాంధ్రులు బ్రహ్మరథం పడుతున్నారు. తాజాగా కాలిఫోర్నియాలోని బే ఏరియాలో నాట్స్ తన కొత్త ఛాప్టర్ ప్రారంభించింది.. తెలుగువారు వేల సంఖ్యలో ఉన్న ఈ ప్రాంతంలో నాట్స్ లో చేరేందుకు వారెంతో ఉత్సాహం చూపించారు. సిలికానాంధ్ర కూడా కొత్త చాప్టర్ ప్రారంభాన్ని స్వాగతించింది. అమెరికాలో తెలుగువారిని ఏకం చేస్తున్న నాట్స్ ను అభినందించింది. నాట్స్ ప్రెసిడెంట్ రవి మాదాల అమెరికాలో ఉండే తెలుగువారికి నాట్స్ తరపున చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. బేఏరియాలో తెలుగు వారి ఐక్యత కోసం పాటుపడుతున్న శ్యాం జాగర్లమూడిని ఆయన అభినందించారు. నాట్స్ బే ఏరియా చాప్టర్ ప్రారంభానికి శ్యాం జాగర్లమూడి చేసిన ప్రయత్నాలను కూడా రవి మాదాల ప్రశంసించారు.సాంబయ్య జాగర్లమూడి , రాజశేఖర్ రావు జకేల్లేటి, సుమన్ రామాయణం,రఘు మల్లాది,రవి పంజా, హరి రెడ్డి, సతీష్ రావుల, విజయ్ గోపినీడు , దివ్య తంగెళ్ల, రూపేష్ గండుపల్లి, ప్రశాంత్ బానూరు, గిరిప్రసాద్ పచ్చమట్ల, ఫసి కుర్రం, శ్రీనివాస్ బాబు జాగర్లమూడి, రణధీర్ గులకంటి, స్వరూప్ లండ , వెంకట్ కోడూరి, వెంకట్ బొల్లినేని లతో ఏర్పడిన టీం ను రవి మాదాల అభినందించారు. బే ఏరియాలో తెలుగువారి కోసం చేపట్టే ఏ కార్యక్రమానికైనా నాట్స్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

Like | Send | 7 people like this.

## EXPLORE RELATED CONTENT...

- అమెరికా అంతటా విస్తరిస్తున్న నాట్స్
- నాటా ఆధ్వర్యంలో సూర్య నమస్కార్ శిబిరం

## సినిమా వార్తలు


'అన్న'గా వస్తున్న విజయ్ 'తలైవా' !


హరిప్రియ ఏమంటోంది!


పాటల్లో భాయ్


తమ్ముడయ్యాడు.. ఇప్పుడు కొడుకు!


తెలుగు హీరోలే దిక్కు!


సహజీవనమే బెటరంటున్న భామ!

మరికొన్ని



© 2013 తెలుగుటైమ్స్.నెట్ | All rights reserved.